




దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 361 శనివారం 28-12-2024 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..


## అశ్రునివాళుల మధ్య..

# స్మృతి పథంలోకి...

- మన్మోహన్ సింగ్‌కు రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ తదితరుల నివాళి - ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో నేడు - ఉదయం 11:45కు అంత్యక్రియలు
- స్మృతి స్థలంలో స్మారక నిర్మాణం - దేశం గొప్ప రాజనీతిజ్ఞుణ్ని కోల్పోయింది - విచారం వ్యక్తం చేసిన కేంద్ర క్యాబినెట్
- భారత రాజకీయ, ఆర్థిక రంగాల్లో - మహోన్నత వ్యక్తి.. సీడబ్ల్యూసీ నివాళి - నేడు 'కేంద్ర' సంస్థలకు ఓపూట సెలవు




**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** దివాలా అంచున ఉన్న దేశానికి కొత్త దిశ చూపి దశ మార్చిన ఆర్థిక మాంత్రికుడు, నిష్కళంక పాలకుడు.. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ విశ్వవ్యాప్త అశ్రునివాళుల మధ్య శనివారం శాశ్వత స్మృతిపథానికి చేరుకోనున్నారు. ఆయన అంత్యక్రియలను శనివారం ఉదయం 11:45 గంటలకు ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో నిర్వహించనున్నట్లు కేంద్ర హోం శాఖ ప్రకటించింది. ప్రభుత్వ లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు జరపడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లూ చేయాల్సిందిగా రక్షణ శాఖను కోరినట్లు వెల్లడించింది. మరోవైపు.. మన్మోహన్ మృతి పట్ల కేంద్ర మంత్రివర్గం శుక్రవారం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన భేటీ అయిన క్యాబినెట్.. మన్మోహన్ మృతికి సంతాపసూచకంగా తొలుత రెండు నిమిషాలపాటు మౌనం పాటించింది. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ సంతాప తీర్మానం చేసింది. "దేశ ప్రజల జీవితాలపై మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేశారు. ఆయన మృతితో దేశం ప్రముఖ రాజనీతిజ్ఞుడిని, ప్రఖ్యాత ఆర్థికవేత్తను, మహోన్నత నాయకుడిని కోల్పోయింది" అని ఆ తీర్మానంలో పేర్కొంది. ఢిల్లీలోని సమాధి కాంప్లెక్స్‌లో ఉన్న స్మృతి స్థలంలో ఆయన స్మారకాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా ఏడురోజులపాటు జాతీయ సంతాపదినాలుగా కేంద్రం ప్రకటించింది. ఈ మేరకు జనవరి 1 వరకూ దేశవ్యాప్తంగా జాతీయ జెండాను అవనతం చేస్తారు. అలాగే, ఇతర దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలన్నింటిపైనా జాతీయ జెండాను అవనతం చేస్తారు. ఆయన అంత్యక్రియల సం దర్భంగా.. శనివారం కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వరంగ సం స్థల కార్యాలయాలకు ఒంటిపూట సెలవు ప్రకటిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా.. ఢిల్లీలోని మన్మోహన్ సింగ్ నివాసం లో ఆయన భౌతిక కాయాన్ని శుక్రవారం పలువురు ప్రముఖులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు సందర్శించి కడసారి నివాళులు అర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ, ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ వాద్రా తదితరులు ఆయన నివాసానికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు. మన్మోహన్ కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంటే కేవలం ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన లక్ష్యాలనే ఎక్కువ మంది ప్రస్తావిస్తారు. కానీ, ఆయనలో హరిత లక్ష్యాలు కూడా ఉన్నాయి. 2004-14 మధ్య పదేళ్లపాటు ప్రధాని పీఠం అలంకరించిన మన్మోహన్‌సింగ్ దేశంలో హరిత సంపద విరాజి ల్లేలా అనేక నిర్ణయాలు తీసుకున్నారు. వాతావరణ మార్పులపై జాతీయ ప్రణాళిక(ఎన్‌ఏపీసీసీ), అటవీ హక్కుల చట్టం, జాతీయ హరిత ట్రైబ్యునల్(ఎన్జీటీ) వంటివి తీసుకువచ్చారు. తద్వారా పర్యావరణ పరిరక్షణ, అటవీ సంరక్షణకు పెద్దపీట వేశారు. అటవీ సంపదపై ఆదివాసీలకే హక్కులకు కల్పించడం ద్వారా వన సంరక్షణకు ప్రాధాన్యమిచ్చారు. అదేవిధంగా 25 లక్షల మందికి హక్కులు కల్పించారు.

## గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిన భారత్

**ఆయన మరణం దేశానికి తీరని లోటు**

**భౌతిక కాయం వద్ద నివాళి అర్పించిన చంద్రబాబు**



**న్యూఢిల్లీ,డిసెంబర్27:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దిల్లీలో మన్మోహన్ పార్థివదేహానికి నివాళులర్పించిన అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఆయన మరణం బాధాకరమ న్నారు. ఆయన దేశానికి అవిశ్రాంతంగా సేవలందించారని కొనియాడారు. దూరదృష్టితో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని.. అనేక పదవులను సమర్థంగా నిర్వహించారని చెప్పారు.భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు.. కానీ, ఆయన భావజాలం శాశ్వతంగా ఉంటుందన్నారు. ఢిల్లీలోని మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడు.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి నివాళులర్పించారు.. కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో గొప్ప ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని పేర్కొన్నారు.. మన్మోహన్ లేని లోటు ఎవరూ పూడ్చలేరన్న ఆయన.. ప్రధానమంత్రిగా, ఆర్థిక మంత్రిగా, యూజీసీ చైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్ గా ఉన్నత బాధ్యతలు నిర్వర్తించారు.. దేశ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచారని గుర్తుచేశారు..ఖీ।జీట ంబెనీ: ఓజీనిపనీరజీని ÷ూతినిణర: మన్మోహన్ సింగ్ పాలనలో 'బెస్ట్ మూమెంట్', 'అతిపెద్ద నిరాశ'..ఇక, ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి దశ దిశను రూపొందించారు మన్మోహన్ అని కొనియాడారు చంద్రబాబు నాయుడు.. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో ఆర్టీఐ చట్టం, నరేగా, ఆధార్ లాంటి ఎన్నో పాలసీలు తీసుకొచ్చారు.. మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటు అని పేర్కొన్నారు. ఉన్నతమైన పదవుల్లో పనిచేసిన వ్యక్తి మన్మోహన్ సింగ్.. ఆయన మంచి రాజకీయ నాయకుడన్న చంద్రబాబు.. మన్మోహన్ సింగ్ భావజాలం శాశ్వతంగా ఉంటుందన్నారు.. ఆయన లేకపోవడం దేశానికి తీరని లోటు.. బాధాకరం అంటూ చంద్రబాబు నాయుడు భావోద్వేగానికి లోనయ్యారు.. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, తెదేపా ఎంపీలు కేశినేని చిన్ని, శబరి మాజీ ప్రదాని భౌతికకాయం వద్ద నివాళులర్పించారు.

## తెలంగాణ టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల

**జనవరి 2 నుంచి 20 వరకు పరీక్షల నిర్వహణ**

**హైదరాబాద్,డిసెంబర్27:** తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్‌కు హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. జనవరి 2 నుంచి 20 వరకు జరిగే ఈ పరీక్షల హాల్‌టికెట్లను విద్యాశాఖ అధికారులు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్- 1; మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు నిర్వహిస్తారు. జనవరి 2, 5, 11, 12, 19, 20 తేదీల్లో ఆరు రోజులు పేపర్ -2 పరీక్షలు జరగనుండగా.. జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నాలుగు రోజులు పేపర్ -1 పరీక్షలు నిర్వహిస్తారు. నవంబర్ 7 నుంచి 20 వరకు టెట్‌కు దరఖాస్తులు స్వీకరించగా.. దాదాపు 2.75లక్షల మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ కు సంబంధించిన హాల్ టికెట్లను టీజీ టెట్ కన్వీనర్ శుక్రవారం సాయంత్రం విడుదల చేశారు. టెట్ రాతపరీక్షలను కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు.

## 31 వరకు కెటిఆర్‌ను

# అరెస్ట్ చేయొద్దు

- హైకోర్టులో విచారణ..31కి వాయిదా



**హైదరాబాద్,డిసెంబర్27:** ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కేటీఆర్‌ను ఈనెల 31 వరకు అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. విచారణను డిసెంబర్ 31కి వాయిదా వేసింది. కాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు డిసెంబర్ 30 వరకు కేటీఆర్‌కు నాట్ టు అరెస్ట్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, అరెస్ట్ చేయవద్దని గత విచారణలో హైకోర్టు ఆదేశించింది. శుక్రవారం ఫార్ములా ఈరేస్ కేసు హైకోర్టులో విచారణకు రాగా.. ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. అలాగే ఏసీబీ మరో పిటిషన్ కూడా దాఖలు చేసింది. కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ఆదేశాలను ఎత్తివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌కు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 31 వరకు వాయిదా వేసింది. ఇప్పటి వరకు 30 వరకు ఉన్న నాట్ టు అరెస్ట్‌ను.. మరొక్క రోజుకు హైకోర్టు ధర్మాసనం పొడిగించింది. ఈనెల 31న నాట్ టు అరెస్ట్ పిటిషన్‌పైన అలాగే ఫార్ములా ఈ రేసింగ్‌కు సంబంధించి నమోదైన కౌంటర్‌పై కూడా హైకోర్టు పూర్తి స్థాయిలో విచారణ జరపనుంది. ఇప్పటి వరకు ఫార్ములా ఈరేస్ వ్యవహారానికి సంబంధించి సుదీర్ఘంగా వాదనలు వినిపించిన తర్వాత కేటీఆర్‌కు హైకోర్టు స్వల్ప ఊరటనిచ్చింది. అయితే దాన్ని కూడా ఎత్తివేయాలని, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఏసీబీ పిటిషన్‌లో పేర్కొంది. ఈ సమయంలో కేటీఆర్‌కు బెయిల్ మంజూరు చేసినా, రిలీఫ్ ఇచ్చినా, నాట్ టు అరెస్ట్ ఇచ్చినా విచారణకు ఇబ్బందికర వాతావరణం ఉంటుందని ఏసీబీ వెల్లడించింది. నాట్ టు అరెస్ట్‌ను ఎత్తివేయాలని ఏసీబీ మరో పిటిషన్‌ను వేసింది. ఆ పిటిషన్‌కు సంబంధించి ప్రతివాదిగా కేటీఆర్‌ను చేర్చారు. దీంతో కేటీఆర్ కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. డిసెంబర్ 31న ఫార్ములా ఈ కార్ రేస్‌పై ప్రభుత్వం వేసిన పిటిషన్‌పైన వాదనలు కొనసాగుతాయి. అలాగే నాట్ టు అరెస్ట్‌పై కేటీఆర్ కౌంటర్ దాఖలు చేసిన తర్వాత వాదనలు జరుగనున్నాయి. ఈ రెండు అంశాలపై డిసెంబర్ 31న ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుంది అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

## కొరడాతో కొట్టుకుని నిరసన

**తమిళనాడులో శాంతిభద్రతల పరిస్థితిపై బీజేపీ అధ్యక్షుడు అన్నామలై వినూత్న చర్య**



**చెన్నై, డిసెంబరు 27:** ఓ ఇంజనీరింగ్ విద్యార్థినిపై జరిగిన అత్యాచార ఘటనపై తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అన్నా విశ్వవిద్యాలయంలో జరిగిన ఘటనకు ప్రభుత్వ భద్రతా వైఫల్యమే కారణమంటూ, ఇందుకు నిరసనగా శుక్రవారం అన్నామలై కొరడాతో ఆరుసార్లు కొట్టుకున్నారు. విద్యార్థినిపై జరిగిన అత్యాచార ఘటనను ఖండిస్తూ తాను 48 రోజుల పాటు వ్రతం ఆచరించి మురుగన్ ఆలయానికి వెళ్లి రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న వేధింపులు, అత్యాచారాల గురించి నివేదించనున్నట్లు గురువారం ఆయన ప్రకటించారు. తమిళనాడులో డీఎంకే ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు తాను పాదరక్షలు ధరించని శపథం చేశారు. వ్రతంలో భాగంగా తన ఇంటి వద్దే ఆరుసార్లు కొరడాతో కొట్టుకుంటానన్నారు. ఆ ప్రకారం శుక్రవా రం కోయంబత్తూరులో తన నివాసం ఎదుట చొక్కా లేకుండా, పచ్చరంగు లుంగీ ధరించి, నుదుట విభూతి రేఖలు దిద్దుకుని పార్టీ కార్యకర్తల సమక్షంలో కొరడాతో కొట్టుకున్నారు. ఆ సమయంలో ఆయన చుట్టూ చేరిన పార్టీ శ్రేణులు 'వెట్టివేల్.. వీరవేల్' అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.

**తమిళ సంప్రదాయంలో భాగమే: అన్నామలై**

అన్నామలై విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నిరసన తమిళ సంప్రదాయంలో భాగమేనని అన్నారు. బీజేపీ కార్యకర్తలెవరూ తనను అనుసరించరాదని విజ్ఞప్తి చేశారు. మహిళా లోకానికి జరుగుతున్న అన్యాయాల ను నిరోధించాలని తమిళుల ఆరాధ్య దైవమైన మురుగప్పెరుమాన్‌ను వేడుకోవటంలో భాగంగానే మండలం పాటు వ్రతం ఆచరిస్తున్నట్లు చెప్పారు.

## హిడ్మా కోసం 10 వేలకు

# పైగా బలగాలు!

**ఛత్తీసగఢ్ అడవుల్లో ముమ్మర వేట**

**చర్ల, డిసెంబరు 27:** మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మాద్వి హిడ్మా కోసం ఛత్తీసగఢ్ అడవులను భద్రతా దళాలు జల్లెడ పడుతున్నాయి. వేలాది మంది వాగులు, వంకలు దాటుతూ గాలిస్తున్నారు. హిడ్మా టార్గెట్‌గా ఐదు క్యాంపుల ద్వారా.. దాదాపు 10 వేలకు పైగా బలగాలు అడవుల్లో ముమ్మర వేట సాగిస్తున్నాయి. బీజాపూర్, సుకుమా జిల్లాల అడవుల్లో చేపట్టిన ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో డీఆర్‌జీ, కోబ్రా, ఎస్టీఎఫ్, మహిళా కమాండోలు పాల్గొంటున్నారు. హిడ్మా సొంతూరైన సుకుమా జిల్లా పూవర్తిలో కొద్దినెలల కిందే సీఆర్‌పీఎఫ్ క్యాంపును ఏర్పాటు చేశారు. అనంతరం పూవర్తి పక్కనే ఉన్న కొండపల్లి, గుండం గ్రామాల్లోనూ క్యాంపులు ఏర్పాటు చేశారు.

## మన్మోహన్ కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

**ఘనంగా నివాళి అర్పించనున్న కెటిఆర్ బృందం**

**కెసిఆర్ ఆదేశాలతో హస్తినకు పయనం**

**హైదరాబాద్,డిసెంబర్27** మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు భారత రాష్ట్ర సమితి నేతలు హాజరు కానున్నారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, పార్టీ ఎంపీలు, ప్రతినిధులు నివాళు లర్పించనున్నారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరు కావాలని కేటీఆర్, ఎంపీలను ఆ పార్టీ అధినేత ఆదేశించారు. ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించార న్నారు. ఆయనతో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు మన్మోహన్ అందించిన సహకారం తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదు. తెలంగాణ కోసం పోరాడిన సమయంలో ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ అండగా నిలిచారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగింది. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం మరువలేనది. తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్‌కు భారాస తరఫున ఘన నివాళులు' అని కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఢిల్లీకి బయల్దేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ ఎంపీలు, పలువురు నాయకులు శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలోని పార్టీ ఎంపీలు, నాయకుల బృందం ఘన నివాళులర్పించనుంది. అంత్యక్రియల్లో పాల్గొని మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ నేతలు ఘనంగా వీడ్కోలు పలకనున్నారు. దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్ట్‌గా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారని కేసీఆర్ పేర్కొన్నారు. దాంతో పాటు తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం మన్మోహన్ సింగ్‌తో ఉంది. వారి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన నాకు వారితో వ్యక్తిగత అనుబంధముంది. వారెంతో స్థితప్రజ్ఞత కలిగిన దార్శనికులు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం తెలంగాణ సమాజం మరువదు. తెలంగాణ కోసం పోరాడుతున్న నాకు, టీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ వారు అండగా నిలిచారు.

# పివి దార్శనికతకు ప్రతిరూపం మన్మోహన్ సింగ్ !



పివి ప్రధాని కాకుండా ఉండివుంటే భారతదేశ గతి మరోలా ఉండేది. ఇప్పటిలా దేశం పరుగెత్తేది కాదేమో. ఆర్థిక సంస్కరణలతో దేశానికి పునాది వేసిన పివి...తన కార్యాచరణ కోసం నిపుణులైన వారిని ఆనాడు ఎంపిక చేసుకున్నారు. అలా ఎంపిక చేసుకున్న వారిలో అగ్రగణ్యులు మన్మోహన్ సింగ్. ఆర్థిక సంస్కరణ లకు బీజం వేయాలన్న లక్ష్యంతో పివి చాల లోతుగా ఆలోచించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో ఆనాడు ప్రణబ్ ముఖర్జీ లాంటి వారిని కూడా కాదని ఆర్థిక శాఖను ఏరికోరి మన్మోహన్ సింగ్‌కు కట్టబెట్టారు. తన ప్రణాళిక మేరకు మన్మోహన్ మాత్రమే పనిచేయగల సమర్థుడని పివి నమ్మారు కాబట్టే ఆర్థిక సంస్కరణల రథం పరుగెత్తింది. ఆర్‌బిఐ గవర్నర్‌గా మాత్రమే..పెద్దగా ఎవ్వరికీ గుర్తింపులేని మన్మోహన్ ఆనాడు పివి కేబినేట్‌లో చేరడంతో ఆయన ప్రతిభ కూడా బయటపడింది. పివి ప్రధానిగా బాధ్యతలు చేపట్టే నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉంది. విదేశీ బ్యాంకుల్లో బంగారం కుదువబెట్టారు. నిరుద్యోగం తాండవిస్తోంది. ఇవన్నీ బాగా ఆకళింపుచేసుకున్న నేతగా పివి నరసిహారావు ముందుగా దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దాలన్న సంకల్పంతో తన కార్యాచరణను ప్రారంభించారు. అలా పివి తనకు చేదోడువాదోడుగా, రాజకీయ మకిలి అంటని మన్మోహన్‌ను ఎంచుకోవడం ఓ పెద్ద మైలురాయిగా చెప్పుకోవాలి. అలా పివి మార్గనిర్దేశనంలో మన్మోహన్ ఆర్థికమంత్రిగా తనవంతు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఆ సంస్కరణలే నేటికీ మనకు అన్నం పెడుతున్నాయి. పివి తీసుకుని వచ్చిన సంస్కరణలను ఆనాడు అంతా వ్యతిరేకించి నా.. ఇవాళ మనమంతా విదేశాల వైపు చూడగలుగుతున్నా..విదేశీ చదువులకు వెళుతున్నా, విదేశీ వస్తువులను కొనగలుగుతున్నా..అందుకు ఆనాటి సంస్కరణలే బీజం వేశాయి. అలా తొలిసారి మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రిగా 1991లో బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఆధునిక భారత్ వైపు అడుగులు వేయించిన 1991 బడ్జెట్‌పై మన్మోహన్ సింగ్‌కు సొంత పార్టీ నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ముఖ్యంగా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరలను పెంచడం చాలామంది ఎంపీలకు మింగుడు పడలేదు. కానీ, మన్మోహన్ మాత్రం ఆ వ్యతిరేకతను చాలా సున్నితంగా స్వీకరించారు. ఇదంతా ఆనాటి ప్రధానిగా పివి అంతరంగం నుంచి వచ్చిన నిర్ణయం. అందుకే నాటి ప్రధాని పీవీ నరసింహారావు కూడా సభ్యులను ఒప్పించే భారం మన్మోహన్ పై వేసి మౌనంగా ఉండిపోయారు. ఈనేపథ్యంలో మన్మోహన్ తోటి సభ్యులను ఒప్పించి.. మెప్పించి ముందడుగు వేశారు. ప్రధానిగా పీవీ నరసింహారావు బాధ్యతలు చేపట్టగానే.. ఆర్థికమంత్రిగా మన్మోహన్ సింగ్‌ను ఎంపిక చేశారు. ఈ నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఎట్టకేలకు ఆయన 1991 జులై 24న గతంలో ఎప్పుడూ చూడని, భారత్ తలెత్తుకుని ముందుకు సాగేలా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. తన బడ్జెట్‌లోని వివిధ అంశాలను మన్మోహన్ ఆనాడు మీడియాకు స్పష్టంగా వివరించారు. దానిని 'బ్జడెట్ విత్ హ్యూమన్ ఫేస్'గా అభివర్ణించారు. తీవ్ర విమర్శల మధ్య కూడా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరల పెంపును సమర్థించారు. మరోవైపు సొంత పార్టీ నేతల్లో వచ్చిన అసంతృప్తిని నాటి ప్రధాని నరసింహారావు గమనించి.. ఆగస్టు1న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ మీటింగ్ ఏర్పాటుచేశారు. ఎంపీలు తమ ఆగ్రహం, అసంతృప్తిని బహిరంగంగా వెళ్లగక్కేందుకు అవకాశం ఇచ్చారు. వాటిని మన్మోహన్ నేరుగా ఎదుర్కొని సమాధానం చెప్పేలా నరసింహారావు మౌనంగా ఉన్నారు. ఈ సమావేశం 2, 3 తేదీల్లో ఇది సుదీర్ఘంగా కొనసాగింది. వాటిల్లో కూడా ప్రధాని పాల్గొన్నారు. ఈసందర్భంగా మన్మోహన్‌కు కేవలం మణిశంకర్ అయ్యర్, నాథూరామ్ మిర్ధా నుంచి మాత్రమే మద్దతు లభించింది. ఇది రాజీవ్‌గాంధీ ఆకాంక్షలకు తగినట్లు ఉందని నాడు అయ్యర్ వర్ణించారు. సభ్యులను శాంతపర్చేందుకు నాడు మన్మోహన్ ఎరువుల ధరల్లో స్వల్ప తగ్గింపును చేశారు. ఎల్‌పీజీ, పెట్రోల్ ధరల్లో మాత్రం రాజీ పడలేదు. మొత్తం మీద అన్ని పక్షాలను శాంతపరుస్తూనే.. ఎరువుల ధరలపై నియంత్రణ తొలగింపును కొనసాగించ గలిగారు. వాస్తవానికి బడ్జెట్ ప్రవేశపెట్టాల్సిన జులై నాటికి భారత విదేశీ మారకద్రవ్యం పూర్తిగా అడుగం టింది. దీంతో ఆ నెల ఆర్‌బీఐ తన వద్ద ఉన్న 41 టన్నుల బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వద్ద కుదవపెట్టి విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చుకొంది. ఇది కూడా కొన్నాళ్లు మాత్రమే దేశ అవసరాలు తీర్చగలదు. దీంతో పీవీ-మన్మోహన్ జోడీ వ్యతిరేకతను ఎదురీది దేశాన్ని సంక్షోభ సుడిగుండం నుంచి ఒడ్డుకు చేర్చింది. అలా ఒక్కో సంస్కరణతో ఆర్థికంగా భారత్‌ను బలోపేతం చేయడంతో పాటు..దేశాన్ని ప్రపంచ దేశాల సరసన నిలబెట్టే అతిపెద్ద కార్యక్రమం సాగింది. ఇవాళ మారుమూల గ్రామాలకు చెందిన వారు కూడా ఉన్నత చదువులకు విమానా లెక్కి వెళుతున్నారంటే అందుకు ఆనాటి ప్రధాని పివి దార్శనికత కారణం. ఆయన ఇచ్చిన వెసలుబాటుతో మన్మోమన్ సింగ్ ఆర్థికరంగాన్ని బలోపేతం చేసేలా కార్యక్రమాల కు శ్రీకారం చుట్టారు. యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు మన్మోహన్ సింగ్ దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో విపక్షాలు ఆయన్ను 'మౌన ప్రధానమంత్రి' అంటూ విమర్శలు చేశాయి. ప్రధానంగా నేటి ప్రధాని మోడీ ఈ విషయంలో ఓ అడుగు ముందుకు వేసి మౌనముని అంటూ విమర్శించారు. ఆర్థిక దివాళ అంటూ విమర్శలు చేశారు. అయితే మన్మోహన్ పదేళ్ల కాలం నాటి ఆర్థిక వ్యవస్థకు, నేడు మోడీ అనుసరిస్తున్న ఆర్థిక వ్యవస్థ తీరును పరిశీలిస్తే మనమంతా ఎక్కడ ఉన్నామో గమనించవచ్చు. ధరల పెరుగుదల, జిఎస్టీ పేరుతో పన్నుల భారం వంటివన్నీ చూస్తున్నాం. కానీ మన్మోహన్ కాలంలో జిడిపికి నేటి జిడిపికి తేడా గమనించవచ్చు. ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల, పెట్రో ధరల సవారీ, నిరుద్యోగం, డాలర్ మారకం రేటు అన్నీ గమనిస్తే..మన్మోహన్ ఆర్థిక విధానాలు ఎంత బాగున్నాయో అర్థం చేసుకోవచ్చు. కానీ వీటిని అర్థం చేసుకోని వారు ఇద్దరు మాత్రమే ఉన్నారు. వారిలో ఒకరు ప్రధాని మోడీ, రెండోవారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాత్రమే. కాంగ్రెస్‌లో ఉన్నా మన్మోహన్ ఏనాడూ ఆర్థిక విధానాల నుంచి పక్కకు తొంగిచూడలేదనడానికి ఇదే నిదర్శనం. పివి- మన్మోహన్ నిర్ణయాలను పరికిస్తే నేటి మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు దిగదుడుపే.

# నోరు తెరిస్తే సీఎం రేవంత్‌వి పచ్చి అబద్ధాలు

**బీసీల జనాభా ఎంతో తెలియకుండా రిజర్వేషన్ ఎలా ప్రకటిస్తారు : ఎమ్మెల్సీ కవిత**



**హైదరాబాద్, డిసెంబర్ 27:**
సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతాడని, అందులో భాగంగానే ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చాడని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి వీల్లేదని కవిత అన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ పేర్కొన్నదని చెప్పారు. బీసీ సంఘాలతో హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బీసీల జనాభా ఎంతో తెలికుండా హామీ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. జనాభాలో సగానికిపైగా బీసీలు ఉన్నారని చెప్పారు. కానీ 42 శాతం అని కాంగ్రెస్ ఎలా చెబుతుందో అంతుపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే ఎన్నికలు నిర్వహిస్తారా.. అనే అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే ఎన్నికలు జరగనిచ్చేది లేదని స్పష్టం చేశారు. మండల కేంద్రాలు, జిల్లాల్లో నిరసన ప్రదర్శన చేస్తామన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చిన తర్వాత, బీసీ జనాభాను వెల్లడించిన తర్వాతే ఎన్నికలపై ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రభుత్వం ఆలోచన చేయకూడదని చెప్పారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3న ఇందిరా పార్కు వద్ద భారీ సభను నిర్వహిస్తామన్నారు. జనాభా లెక్కల్లో కులగణన చేపట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు ఏటా రూ.20 వేల కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిందని విమర్శించారు.

# నాటి పాపాలు నేటికీ వెంటాడుతూనే ఉన్నాయ్ : మంత్రి బాల వీరాంజనేయ స్వామి

**ప్రకాశం, డిసెంబర్ 27:**
నాడు ముఖ్యమంత్రిగా జగన్ చేసిన పాపాలు నేటికీ రాష్ట్ర ప్రజలను వెంటాడుతూనే ఉన్నాయని మంత్రి బాల వీరాంజనేయ స్వామి విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రజలపై నాడు విద్యుత్ భారాలు మోపి నేడు ఏమీ ఎరుగనట్టు ధర్నాలకు పిలుపునివ్వడం సిగ్గుచేటని మండిపడ్డారు. తాను పెంచిన చార్జీలపై తన పార్టీ శ్రేణులతోనే ధర్నాలు చేయించడం సైకో చర్య. ఏపీఈఆర్‌సీ అనుమతించిన దాని కన్నా రూ.19 వేల కోట్లు అదనంగా విద్యుత్ కొనుగోళ్లకు ఖర్చు చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. యూనిట్ రూ.5 లకే వచ్చే విద్యుత్‌ను కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్‌లో రూ.8 నుంచి రూ.14 కు కొనుగోలు చేసింది జగన్ కాదా అని నిలదీశారు. జగన్ తన అవినీతిని ప్రజలపై సర్దుబాటు ఛార్జీల రూపంలో భారం మోపేందుకు నాడే ఏపీఈఆర్‌సీ అనుమతి కోరింది వాస్తవం కాదా అని అడిగారు. జగన్ అవినీతి, ధన దాహం వల్లే ప్రజలపై విద్యుత్ భారం పడిందన్నారు. ఇవ్వన్నీ తెలిసి కూడా దొంగే దొంగ అన్నట్టు జగన్ తీరు ఉందంటూ విమర్శలు గుప్పించారు. పవర్ చార్జీలు పెంచినందుకే జగన్‌కు ప్రజలు పవర్ పీకేశారన్న విషయం జగన్ తెలుసుకోవాల్నారు.. జగన్ ఇకనైనా ప్రజలను మోసం చేయడం మానుకొని వాస్తవాలు గ్రహించాలని మంత్రి బాల వీరాంజనేయ స్వామి హితవుపలికారు.

**జగన్‌ది తుగ్లక్ చర్యే: మంత్రి గొట్టిపాటి**

కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదన జగన్ రెడ్డి హయాంలోనే జరిగిందని తెలిపారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే చార్జీలను పెంచాలని డిస్కంలు ఈఆర్సీని కోరాయన్నారు. 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన వైసీపీకి ధర్నా చేసే నైతిక హక్కు లేదని అన్నారు. జగన్ విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రతిపాదించి.. నేడు వాటిపై ధర్నాలు చేయడం తుగ్లక్ చర్య అంటూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శలు గుప్పించారు.

**వైసీపీ నిరసనలు...**

కాగా.. కరెంట్ చార్జీల పెంపునకు నిరసగా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ పోరుబాటకు దిగింది. విశాఖపట్నంలోని గురుద్వార్ జంక్షన్ నుంచి ఏపీఈపీడీసీఎల్ కార్యాలయం వరకు వైసీపీ నేతల పాదయాత్ర చేపట్టారు. మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్, వైసీపీ నేతలు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. అలాగే ఉమ్మడి కడప జిల్లాలో వైసీపీ నిరసన ర్యాలీలు చేపట్టింది. పులివెందుల్లో ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా వైసీపీ నేతలు ర్యాలీలు నిర్వహించారు.

## పీపుల్స్ మీడియా పాయింట్ ను స్వాగతించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ టీం

**పీపుల్స్ మీడియా పాయింటు భవిష్యత్ లో**
**ప్రజల పక్షంగా కార్యాచరణ ఉండాలి**
**హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ అఫ్ ఇండియా ఫౌండర్ మంగళం పెల్లి హుస్సేన్**




**తొలి సమయం హైదరాబాద్ డిసెంబర్ 29:**
శుక్రవారం అమీర్ పేట లో పీపుల్స్ మీడియా పాయింట్ తో మాట్లాడారు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్ మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లా ముద్దుబిడ్డ పింగిలి సంపత్ రెడ్డి చిన్న వయసులో ఎంతో కష్టపడి చదివారు అన్నారు సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, దాడులపై,ప్రజలకు సమాచారాన్ని మీడియా ద్వారా తెలియ జేసే విధంగా తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూన్నాను అన్నారు విద్యార్థుల సమస్యల పైన ప్రజల సమస్య పైన దృష్టి పెట్టాలని కోరారు కుల మతాలకతీతంగా, పార్టీలకతీతంగా, స్త్రీల సమస్యలపై, యూనివర్సిటీ సమస్యలపై, కాలేజీల సమస్యపై, హాస్పటల్ సమస్యలపై, కార్మికుల సమస్యలపై, పనిచేయాలని వారికి సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర పాత పెల్లి సాయిరాం కమిటీ సభ్యులు, హనుమంతరావు, లీగల్ టీం, సభ్యులు,మహమ్మద్ మెహబూబ్ హైకోర్టు అడ్వకేట్, హనుమంతరావు హైదరాబాద్ కమిటీ సభ్యులు, మహమ్మద్ జాకీర్, మహబూబ్, వెంకట్ రెడ్డి, అడ్వకేట్ రిజ్వాన్, అభిదు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాపురం క్వారిలో పడి యువకుడి మృతి

**తక్షణమే స్పందించి ఘటన స్థలానికి చేరుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**తొలి సమయం తొర్రూరు డిసెంబర్ 27**
మహబూబాబాద్ జిల్లా, తొర్రురు మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన కడెం రాజలు కుమారుడు కడెం హరీష్ ప్రమాదవశాత్తు అమ్మాపురం లోని క్వారీలో పడి చనిపోగా ఘటన జరిగిన చోటికి వెళ్లి వారి బౌతిక దేనికి పూల మాల వేసి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు ఈ సందర్బంగా వారు క్వారీ యాజమాన్యం తో ఫోన్లో మాట్లాడి వారి కుటుంబాన్ని ఆదుకోవలసిందిగా కోరారు, ఈ ఘటన పై స్పందించి ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా కోరారు కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ వేధింపులు

**పిహెచ్‌డి విద్యార్థి బలవన్మరణం**
**కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు**

**హైదరాబాద్,డిసెంబర్27:** కానిస్టేబుల్ వేధింపులు భరించలేక పరిశోధక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. ఈ ఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. ఉద్యోగం ఇప్పిస్తానని తండ్రి తీసుకున్న డబ్బు తిరిగివ్వాలని వేధించడంతో మనస్తాపానికి గురైన దీప్తి ఉరేసు కుని బలవన్మరణాని పాల్పడింది. ఈ కేసులో సంగీతరావు, అనిత, ఆమె తండ్రి సోమయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనిత భర్త అనిల్, సైదులు పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఘటన వివరాలిలా ఉన్నాయి. నాచారంలోని బాపూజీనగర్ సరస్వతీకాలనీకి చెందిన పులివర్తి దీప్తి(28) హబ్సిగూడలోని ఐఐసీటీ(ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ)లో ప్రాజెక్టు అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. దీప్తి తండ్రి సంగీతరావు ఐఐసీటీలో పనిచేసి పదవీ విరమణ పొందారు. సంగీతరావుకు డీజీపీ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బెల్లా అనిల్‌తో పరిచయముంది. సంగీతరావు.. అనిల్ భార్య అనితకు ఐఐసీటీలో ఉద్యోగం ఇప్పిస్తానని రెండేళ్ల క్రితం రూ.15 లక్షలు తీసుకున్నాడు. ఈ ఏడాది సెప్టెంబరు వరకూ ఉద్యోగం ఇప్పించలేదు. దీంతో అనిల్ తన డబ్బు తిరిగివ్వాలని దీప్తిని అడిగేవాడు. డబ్బు తన తండ్రి తీసుకు న్నాడని, ఆయన తమతో చాలా ఏళ్ల నుంచి కలిసి ఉండడం లేదని సమాధానం చెప్పింది. అనిల్ పట్టించుకోకుండా తన భార్యతో నాచారం ఠాణాలో ఫిర్యాదు చేయించాడు. దీప్తి, సంగీతరావు మీద ఛీటింగ్ కేసు నమోదైంది. అనిల్, అనిత న్యాయస్థానంలో సివిల్ దావా కూడా వేశారు. మనస్తాపానికి గురైన దీప్తి బుధవారం రాత్రి 10 గంటల సమయంలో చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది.

# నైతికత లేని విద్య...ఒక సాంఘీక సమస్య

"మనిషిలో సామర్థ్యాన్ని నైపుణ్యాన్ని పెంచుతే చాలును అనుకునే విద్య సమాజంలోనూ దేశంలోనూ పతాక స్థాయికి చేరింది.సమాజానికి శాపమై కూర్చున్నది. వాస్తవానికి పాఠ్యాంశాలలో ఉన్నత విద్యా జ్ఞానాలు ఉత్తమ వ్యక్తిత్వాలే ఉన్నాయి నేటి సమాజంలో అవి పుస్తకాల్లో మాత్రమే ఉండి ఆచరణకు పనికిరావు అనే ప్రమాదకర ధోరణి పెరుగుతుంది. ఈ ధోరణి తోనే విద్యావంతులైన యువతి యువకుల సంఖ్య సింహభాగం అవుతున్నారు.. ఫలితంగా దేశంలోనూ సమాజంలోనూ అమానవీర జగుప్సా కరమైన సంఘటనలు నిత్య కృత్యం అవుతున్నాయి.. అందుకు దేశంలో తయారైన ఇంజనీర్స్ డాక్టర్స్ కూడా మినహాయింపు కాదు.."



ఎడిటర్ వి. అయోధ్య రామయ్య
వాస్తవమే గమ్యం గమనం

దేశంలో ఈ తప్పుడు ధోరణి వలన విద్యార్థులు యువతి యువకులు దేశ భవిష్యత్తును నిర్ధారిస్తారు అనే నినాదం ఉత్త నీటి మూటగానే మిగిలిపోతుంది. అమానవీయ సంఘటనలులకు నైతికత లేని విద్యావంతులైన డాక్టర్లు ఇంజనీర్లు, విద్యార్థులకు పాఠాలు నేర్పవలసిన బోదకుకులు అత్యాచారాలకు పాల్పడుతున్నారు.కలకత్తాలో ఇటీవల మహిళా మెడికో పై అత్యాచారానికి పాల్పడిన వారు అందరూ విద్యావంతులైన డాక్టర్స్ కూడా ఉండడం గమనార్హం.. ప్రజలకు రక్షణగా ఉండవలసిన పోలీస్ వ్యవస్థ లో జరిగిన దుస్సంఘటనలు తెలంగాణ రాష్ట్రాన్ని విస్మయం చేస్తున్నాయి.. ఎస్సైలు సీఐలు ఉన్నత స్థాయి పోలీస్ అధికారులు వ్యభిచారం రొంపిలో ఇరికిపోతున్నారు.. తోటి మహిళా సిబ్బందిపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. అవసరమైతే చంపుతున్నారు.ఆత్మ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.. ఇదంతా ఒక భాగం అయితే పై చదువులు చదివి ఐఏఎస్ ఐపీఎస్ అధికారులుగా గురుతర బాధ్యతను మరిచి లంచావతారం ఎత్తుతున్నారు. అవినీతి ప్రజా ప్రతినిధులకు సమానంగా అవినీతికి పాల్పడుతూ ఆస్తులు తరాలకు సరిపోను పోగేసుకుంటున్న సంఘటనలు రాష్ట్రంలో ఒకింత విస్మయానికి గురి చేస్తున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. పడిగట్టు ఉపన్యాసాలు, ట్యూషన్ ఆధారంగా నేర్చుకున్న బురిడీ మేధస్సు ఉపన్యాసాలతో ముందు కొస్తున్న సూడో విద్యావంతులైన యువరాజకీయ నాయకులు. తరాలకు సరిపడి ఆస్తులు పోగేసుకుంటూ.. నాసిరకపు స్వార్థ, ప్రమాద కరమైన యువతను బలోపేతం చేస్తున్నారు. ఈ విధంగా దేశంలోని అన్ని వ్యవస్థలను చెద పట్టిస్తున్నారు విద్యావంతులైన నేరస్తుల సంఖ్యరోజు దేశం లోను, సమాజం లోను రోజుకు పెరుగుతోంది, యువత ఈజీ మనీ కి అలవాటు పడుతున్నారు. వాటితో పాటుగా ల్యాండ్ గ్రాబింగ్ సాండ్, గంజా,డ్రగ్స్ లిక్కర్ మైనింగ్,సైబర్ మాఫియాల్లో మునిగి పోతున్నారు.కేవలం ప్రపంచమే ప్రధానంగా విద్యా వ్యవస్థ అద్భుతమైన ఇంజనీర్లు డాక్టర్స్ ను సమర్థులైన తత్వవేత్తలను తయారుచేస్తుంది.. కానీ నీతి నియమాలకు కట్టుబడే బలాన్ని పెంచదు,అందుకే అవినీతి నేరాలు ఘోరాలు పెరుగుతున్నాయి.. విద్యతో పాటు నైతిక విలువలు వ్యక్తిత్వాన్ని పెంపొందించే విద్యాంశాలు విద్యలో భాగమైనప్పుడే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం జరుగుతుంది..అనేవి విశ్లేషకుల విశ్లేషణలు, భావనలు, అభిప్రాయాలు

# నెక్కొండను మున్సిపాలిటీగా చేసి తీరుతాం

**మాజీ ఎమ్మెల్యే చెప్పే అవగాహన లేని మాటలు నమ్మే పరిస్థితి నెక్కొండలో లేదు**

**నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి**



**ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27:**
నెక్కొండ ను తప్పని సరిగా మున్సిపాలిటీ చేసి తీరుతామని నర్సంపేట పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి కుండ బద్దలు కొట్టారు నెక్కొండ మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరి ప్రసాద్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డికి మునిసిపాలిటీగా ఏర్పాటు చేయడానికి గల ప్రొసీజర్ ఏంటో కూడా తెలియకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథక కేవలం గ్రామీణ ప్రాంతాల వరకు మాత్రమే పరిమితం అనే విషయము తెలిసి కూడా ప్రజలను తప్పుదోవ పట్టించే మాటలు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల ముందు దొంగ జీవోలు తెచ్చి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకుందామని చూసిన మీకు ప్రజలు తగిన బుద్ధి చెప్పినప్పటికీ మీ ప్రవర్తనలో మార్పు రాలేదన్నారు. దళిత బంధు పేరుతో కుట్టు మిషన్ల పేరుతో ఓటుకు 1500 రూపాయలు ఇచ్చి ఓటర్లను ప్రలోభ పెట్టాలని చూసిన మీకు మీ పరిపాలనపై ప్రజలకి ఎటువంటి విశ్వాసం లేకనే ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పట్టం కట్టడం జరిగిందనే విషయం మర్చిపోవద్దన్నారు. సమీక్షల పేరుతో అధికారులతో ఫోటోలకు మాత్రమే పరిమితమైన మీ పరిపాలనకు అభివృద్దే లక్ష్యంగా పని చేసే మా పరిపాలనకు చాలా తేడా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కేవలం సంవత్సర కాలంలోనే ఏల్లురు రంగంపేట నుండి చంద్రుగొండ క్రాస్ రోడ్ వరకు డబుల్ రోడ్డు పనులను 10 కోట్ల రూపాయలతో ప్రారంభమైన రోడ్డు పనులు కనిపించడం లేదా అన్నారు. నెక్కొండ నుండి సాయిరెడ్డి పల్లి వరకు 7 మీటర్ల రోడ్డు నాలుగున్నర కోట్ల రూపాయలతో టెండర్ కూడా పూర్తయిన విషయం తెలుసుకోవాలన్నారు.చిన్న కార్పోల్ నుండి పెద్దకోరుపోలు మధ్యలో గల వట్టేవాగు పై బ్రిడ్జి నిర్మాణానికి కూడా టెండర్లు పూర్తయిన విషయం కూడా తెలుసుకోవాలన్నారు. నెక్కొండ నుండి చింత నెక్కొండ క్రాస్ రోడ్ వరకు నాలుగు లైన్ల రోడ్డు అదే విధంగా నెక్కొండ నుండి అమీన్పేట వరకు నాలుగు లైన్ల రోడ్లతో డివైడర్ సెంట్రల్ లైటింగ్ తో పనులకు సంబంధించి ప్రపోజల్ కూడా పంపడం జరిగిందన్నారు.త్వరలో పనులు కూడా ప్రారంభమవుతాయని అన్నారు నెక్కొండ నుండి ఇంటికన్నే వరకు కూడా డబుల్ రోడ్డు పనులు కు సంబంధించి త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తిచేసి పనులను ప్రారంభిస్తామ న్నారు. నెక్కొండ మండలానికి దాదాపు కోట్ల రూపాయల నిధులతో అంతర్గత రోడ్డు పనులను నిర్వహించామని తెలిపారు,ప్రజలు కాంగ్రెస్ పార్టీ పై నమ్మకంతో ఇచ్చిన ఐదు సంవత్సరాల కాలంలో గొప్పగా చెప్పుకునే విధంగా అభివృద్ధి చేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు కొల్లి వెంకట సుబ్బారెడ్డి ఎండి అన్వర్ నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి బొమ్మరబోయిన రమేష్ ఈదునూరి సాయికృష్ణ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ గడ్డం ఆనందం కక్కర్ల ఐలయ్య ఈదునూరి ప్రభాకర్ కక్కెర్ల నాగయ్య బత్తుల సుబ్బారెడ్డి మువ్వ వెంకటేశ్వర్లు వనం ఏకాంతం గట్ల వరుణ్ సంగని వెంకన్న వద్దే సంతోష్ రామారపు రాము ముద్రబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 29న ఎల్లాపూర్ లో జరుగే సిపిఐ శతవార్షికోత్సవ సభను జయ ప్రదం చేయండి

**- భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల పోరాటాల ను త్యాగాలను స్మరించుకుందాం**

**- సిపిఐ ప్రాంత బాద్యులు నేడునూరి రాజమౌళి - మండలం కార్యదర్శి మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి**

**తొలి సమయం వరంగల్ డిసెంబర్ 27:**
డిసెంబర్ 29న ఎల్లాపూర్ లో జరిగే సిపిఐ శతవార్షికోత్సవ సభను జయప్రదం చెయ్యాలని సిపిఐ ఆ ప్రాంత బాద్యులు నేదునూరి రాజమౌళి, మండల కార్యదర్శి మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి ఓ ప్రకటన లో తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశంలో బ్రిటిష్ వలసవాదులు దేశాన్ని వదిలి వెళ్లాలని స్వరాజ్యం మా జన్మ హక్కు అని పోత్తిళ్లలో పిడికిలి బిగించి పోరాడింది సిపిఐ అన్నారు కాంగ్రెస్ లో ఉంటూనే అతి వాద భావాలతో పోరాడుతున్న వారంతా ఐక్యమయ్యారు అన్నారు. వ కమ్యూనిస్టు పార్టీని 1925 డిసెంబర్ 25న కాన్పూర్లో నిర్మాణం చేయడం జరిగింది అన్నారు తెల్ల దొరలను తరిమి కొట్టినానంతరం అధికార మార్పిడితో బూర్జువ పార్టీ దేశంలో అధికారంలోకి వచ్చినా,సోషలిజం ధ్యేయంగా ప్రజాస్వామ్యం ప్రాణంగా మీరట్ కుట్ర కేసు జలియన్ వాలాబాగ్ కుట్ర కేసులో




నిర్బంధాలను జైళ్లను ఎదుర్కొన్నది సిపిఐ అన్నారు పార్టీ నిర్మాణాన్ని పెంచుకుంటూ 100 సంవత్సరాలను సిపిఐ పూర్తి చేసుకున్నది అన్నారు సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన సిపిఐ హసన్ ప ర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో శత వార్షికోత్సవ సభ జరుపుకుంటుంది అన్నారు సిపిఐ ఆఫీసు ప్రారంభం 29 డిసెంబర్ 2024 ఉదయం 11 గంటలకు నిర్వహించబడుతుంది అన్నారు ముఖ్యఅతిథిగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు గౌరవ అతిథిగా వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, అతిథులుగా హనుమకొండ జిల్లా సిపిఐ కార్యదర్శి కర్రే బిక్షపతి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి సిపిఐ సీనియర్ నాయకులు మోతే లింగారెడ్డి రాష్ట్ర జిల్లా పార్టీ ప్రజాసంఘాల నాయకులు హాజరగుచున్నారు అన్నారు ఇట్టి సమావేశమునకు శ్రేయోభిలాషులు సిపిఐ కార్యకర్తలు సకాలంలో హాజరై సభను విజయవంతం చేయాలని అన్నారు

# మాజీ సర్పంచుల బిల్లులు చెల్లించాలి

**- గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించిన సర్పంచ్ ల ఫోరమ్**

**తొలి సమయం,మహబూబాబాద్ డిసెంబర్27:**



మాజీ సర్పంచుల బిల్లులు వెంటనే చెల్లించాలని జిల్లా కేంద్రంలోని రైల్వే సమీప మహాత్మా గాంధీ విగ్రహానికి మాజీ సర్పంచుల ఫోరం వినతి పత్రాన్ని ఇచ్చింది ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ బోడా లక్ష్మణ్ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేని విధంగా సర్పంచులు తమ సొంత వెచ్చించి వారి వారి గ్రామాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. పల్లె ప్రగతిలో భాగంగా అనేక కార్యక్రమాలు అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో మాజీ సర్పంచులు ఉంచారన్నారు కానీ నేటి వరకు బిల్లులు చెల్లించకపోవడం అన్యాయం అన్నారు పెండింగుల బిల్లుల ఫలితంగా అప్పుల పాలైన సర్పంచులు అనేకమంది రాష్ట్రంలో ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. ప్రభుత్వం రేపు మాపు అంటూ మాటలకు పరిమితం అవుతోంది అన్నారు గ్రామాలలో అభివృద్ధి కుంటుపడుతోంది అన్న పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించిన తర్వాతనే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పంజాల సాయిలు బొబ్బ వెంకటరెడ్డి గణేష్ ఇస్లావత్ నరేష్ మేడి శారద మల్సూరు గుట్టయ్య గుగులోత్ రెడ్డి నాయక్ బాలు నాయక్ రామచందర్ బానోతు దాము నాయక్ వీరన్న భూక్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

**ఎర్ర చందనం దొంగను హీరో గా చూపించి,**

# "యువత పై రుద్దిన సినిమా పుష్ప"

**- మహిళలు ఆత్మాభిమానం చంపుకొని చిత్ర పరిశ్రమలో పనిచేస్తున్నారు**

**- ప్రభుత్వాలు సందేశాత్మక సినిమాలకు ప్రోత్సాహం ఇవ్వాలి.**

**- సిపిఐ జాతీయ నాయకులు నారాయణ**



**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ డిసెంబర్ 27:**
సంధ్య థియేటర్?తొక్కిసలాట ఘటనలో బాధిత కుటుంబానికి 5 కోట్లు ఇచ్చినా వారి ప్రాణాలు తిరిగి తెచ్చి ఇవ్వలేరని సీపిఐ జాతీయనాయకులు నారాయణ అన్నారు. పుష్ప గురించి ఎద్దేవా చేస్తూ నిప్పులు చెరిగారు.సినిమాతో అమాయక మహిళ ప్రాణాలు కోల్పోవడం బాధాకారం అన్నారు,ప్రయోజనాత్మకంగా సినిమాలు తీస్తే ప్రజలు ఆదరిస్తారు. అన్నారు రూ. వేల కోట్ల లాభాలు వచ్చే సినిమాలకు ప్రభుత్వాలు టికెట్ రేట్లు పెంచేందుకు పర్మిషన్లు ఇవ్వడం ఎందుకుఅన్నారు పుష్ప 2 సినిమాలో అసలు ఏముంది అన్నారు . ఎర్రచందనం దొంగని హీరోగా చూపించి, దాన్ని యువతపై రుద్దుతున్నారు. అన్నారు అలాగే ఫీలింగ్స్ సాంగ్కు డాన్స్ చేయడం ఇష్టం లేకపోయినా డైరెక్టర్ చెప్పడం వల్ల చేయాల్సి వచ్చిందని హీరోయిన్ రష్మిక చెప్పారు.అన్నారు రష్మిక ఆవేదనను సానుకూలంగా అర్థం చేసుకోవాలి అన్నారు ఇలా ఎంతోమంది మహిళలు ఆత్మాభిమానం చంపుకుని పని చేస్తున్నారు అన్నారు ప్రభుత్వాలు సందేశాత్మక చిత్రాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. అన్నారు టికెట్ల ధరలను పెంచడం బ్లాక్ మార్కెట్లకు ప్రోత్సాహం ఇవ్వడమే అవుతుంది అన్నారు ప్రభుత్వ నిర్ణయాలు సామాన్య ప్రజలకు భారం పడకుండా ఉండాలి అని అన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులు

**తొలి సమయం దంతాలపల్లి మండలం డిసెంబర్ 27**



భారత మాజీ ప్రధానమంత్రి ఆర్థిక సంస్కరణల సారథి స్వర్గీయ శ్రీ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి దంతాలపల్లి మండల కేంద్రంలో ఏఎంసి వైస్ చైర్మన్ %డ% మండల అధ్యక్షుడు బట్టు నాయక్ గారి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రాము, జిల్లా నాయకులు సాదులింగారెడ్డి, ముద్దుల రామ్ రెడ్డి, కుమ్మనేని సతీష్, కొమ్మినేని రవీందర్, ఏఎంసి డైరెక్టర్ కొమ్ము వాసు, యూత్ ఉపాధ్యక్షులు కొడుకుగంటి హరికృష్ణ, మండల నాయకులు నెమ్మది యాకయ్య, %ాఖ% జానీ పాషా, శంకర్, దర్శనాల రవి, వెంకన్న, వీరన్న, జట్టి అజయ్, సంపెట సురేష్, శ్రీనివాస్ రెడ్డి, లింగమూర్తి, మల్లం శ్రీను, మద్రు శీను, సందీప్, సాయి, వెంకన్న, సంజీవరెడ్డి, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి హక్కులు చట్టాలపై అవగాహన సదస్సు కరపత్రాలు విడుదల

## తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం

**తొలి సమయం,వెంకటాపురం,డిసెంబర్ 27**

శుక్రవారం నాడు ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో కొమరం భీమ్ సెంటర్ నందు తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం వాసం నగేష్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్ర రావు గారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలకు ఉన్నటువంటి హక్కులు చట్టాల పైన జీవో పైన ఆదివాసి యువత అవగాహన అవసరమని ఆయన అన్నారు.

అలాగే భారత రాజ్యాంగంలో ఐదవ షెడ్యూల్ ఆరవ షెడ్యూల్ భూభాగంలో ఆదివాసులకు కల్పించబడినటువంటి హక్కులు చట్టాలను పటిష్టంగా అమలు దిశగా ఆదివాసి ప్రజలు ఆదివాసి యువతీ యువకులు ఉద్యమించాల్సినటువంటి అవసరం ఉందని ఆయన అన్నారు ఆదివాసి సమాజంలో ఆదివాసి యువతే జాతి రక్షకులని అందుకు ఆదివాసీల అందరూ ఆదివాసి చట్టాల పైన సంపూర్ణమైనటువంటి అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు జనవరి 8వ తారీఖున జరిగే ఆదివాసి హక్కులు చట్టాల అవగాహన సదస్సు జయప్రదం చేయాలని ఆదివాసి ప్రజలను ఆయన కోరారు. ఈ



సమావేశంలో పూనెం మునేశ్వరరావు, ములుగు జిల్లా కన్వీనర్ తాటి లక్ష్మణ్, మండల అధ్యక్షులు పూనెం సాయి కీర్తన, చింత ప్రశాంత్, తాటి నరసింహారావు, చింత విజయ్, పూనెం పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఏజెన్సీ విద్యావ్యవస్థ నిర్వీర్యం చేస్తున్న ఐటీడీఏ అధికారులు

## డిడి పోషంను సస్పెండ్ చేయాలి : పూనెం సాయి

**తొలి సమయం, వాజేడు/డిసెంబర్ 27**

శుక్రవారం నాడు వాజేడు మండల కేంద్రములో గొండ్వానా సంక్షేమ పరిషత్ సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కారం ఆనంద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరిగైన విద్యను అందించాలి.ఏజెన్సీ విద్య వైఫల్యం జరుగుతుందని, ఐటీడీఏ అధికారులకు ఎన్నో దరఖాస్తులు అందించినప్పటికీ ఎటువంటి ప్రయోజనం చేకూరలేద ˇన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి కు విద్య అందించడంలో అధికారులు వివక్షత సూపుతున్నారని అదేవిధంగా అభివృద్ధి కోసం నిధులు ఎన్నో వస్తున్నప్పటికీ,రాష్ట్రంలో వివిధ ఆదివాసి



గ్రామాల్లో విద్యాభివృద్ధి కోసం కనీసం నిధులు కూడా మంజూరు చేయకపోవడం దారుణమని ఆయన అన్నారు,బడ్జెట్లో గిరిజన ప్రాంతాలకు ఎన్నో కోట్ల రూపాయలు వస్తున్నప్పటికీ ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి నిధులు మాత్రం శూన్యంగానే ఉన్నాయని ఆరోపించారు కోట్ల రూపాయలు వ్యయం చేసినప్పటికీ ఎందుకు ఏజెన్సీ విద్య అభివృద్ధి సాధించడం లేదొ అర్థం కావడం లేదన్నారు,ఏజెన్సీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారు దీనివల్ల ,ఆదివాసి విద్యార్థులు లక్ష్యాలను మాత్రం సాధించడం లేదని వారన్నారు ,ఆదివాసి విద్యార్థుల్లో నైపుణ్యం కనీసం కూడా పెరగడం లేదని,ఏజెన్సీ ప్రాంతంలోని విద్య రోజుకి అంతరించిపోతుందని పోతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా మౌనం పటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివాసి విద్యార్థులకి విద్య అందని ద్రాక్ష పండు వలె తయారవుతుందని ఆయన అన్నారు.ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా పరిధిలోని మండలంలో విద్య వ్యవస్థ పూర్తిగా కుంటూ పడడంతో ఆదివాసి సమాజం విద్యకు పూర్తిగా దూరమైతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఏజెన్సీ ప్రాంతాలలో విద్య నియామకాలు ఐటీడీఏ ద్వారా జరగాలని,సిఆర్టిలగా మొదటి ప్రాధాన్యత ఆదివాసులకు ఇవ్వాలని ప్రభుత్వా డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నత చదువులు చదివి ఎంతోమంది యువతీ యువకులు ఉన్నారని వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు గడిచిన ఇంత వరకు ఆదివాసియులకి ఒక ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా నియమితులు కాలేదని దీని కేవలం ఈ రాష్ట్ర ప్రభుత్వాలు చేసే మొండి వైఖరి అని ఆయన అన్నారు.ఆదివాసులు విద్యకి దూరమవుతున్నారంటే ఇది కేవలం ప్రభుత్వ అధికారుల తప్పిదమని.ఆదివాసి గ్రామాలలో ఐటీడీఏ అధికారి పాఠశాలలో పర్యటించకపోవడం ఇది చాలా విడ్డూరంగా ఉందని ఇలా ఉంటే ఆదివాసి విద్యార్థులు విద్యారంగంలో ఎలా ముందుకు పోతారని ఆయన అన్నారు.గతంలో విద్య వ్యవస్థ నియామకాలు జరగడం అనేది చాలా దుర్మార్గం అని జిల్లా విద్యాధికారి డిడి పోచం చాలా తప్పిదాలు చేశారని ఆయన వల్లే ఈరోజు ఆదివాసి గ్రామాల్లో సరైన విద్యా అందటం లేదని,ఒక స్కూల్కు వచ్చేసి ఒక్కరే ఉపాధ్యాయులు ఉంటున్నారని దీనివల్ల ఆదివాసి పిల్లలు సరైన విద్యని అందుకోలేకపోతున్నారని ఆయన అన్నారు,వెంటనే జిల్లా విద్యాధికారి డిడి పోశం ని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.అలాగే ములుగు జిల్లా కలెక్టర్ ఏజన్సీ విద్యపై సమగ్ర సర్వే చేసి ఆదివాసి సమాజానికి మెరుగైన విద్య ను అందించాలి ని వారు అధికారులు కోరారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు పూనెం ప్రతాప్,కారం ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లను ఉక్కుపాదంతో అణిచి వేయాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




**తొలి సమయం, వరంగల్, డిసెంబర్ 27**


ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ, చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడే వ్యక్తులకతో పాటు రౌడీషీటర్లను ఉక్కుపాదంతో అణిచివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు.

నెలవారి సమీక్షాలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ శుక్రవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు,అదనపు డిసిపి,ఎసిపిలు,ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ,డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసంఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులకు పోలీస్ కమిషనర్ పలుసూచనలు చేస్తూ పెండిరగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకొవాల్సి వుంటుందని. మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, నిజాయితీగా పనిచేయాలని, సివిల్ పంచాయితీలకు దూరంగా వుండాలని, తప్పుడు కేసు నమోదు చేయవద్దని, పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతి భద్రతలు అదుపు తప్పుతుందని. ప్రధానంగా ముందస్తూ సమాచారంతో పాటు, రౌడీ షీటర్ల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమచారం సేకరించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు రాజమహేంద్రనాయక్, రవీందర్, ఏఎస్పి మనాన్ భట్, అదనపు డిసిపి రవితో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ

## - సోమవారానికి వాయిదా వేసిన కోర్టు - వర్చువల్‌గా పాల్గొన్న బన్నీ

**హైదరాబాద్,డిసెంబర్27:** నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణను నాంపల్లి కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయడానికి పోలీసులు సమయం కోరారు. సంధ్య థియేటర్ ఘటనలో నాంపల్లి కోర్టులో జరిగిన విచారణకు వర్చువల్‌గా అల్లు అర్జున్ హాజరయ్యారు. విచారణను జనవరి 10కి నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. గతంలో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. రిమాండ్ గడువు ముగియడంతో కోర్టు ముందుకు అల్లు అర్జున్ హాజరయ్యారు. డిసెంబర్ 4న ఆర్ టిసి క్రాస్ రోడ్డులో సంధ్య థియేటర్ లో పుష్ప 2 సినిమా విడుదల కావడంతో పాటు హీరో అల్లు అర్జున్ అక్కడికి రావడంతో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. మొత్తంగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా పడింది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్ మీద బయట ఉన్న అల్లు అర్జున్ రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం



నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ గడువు సైతం పూర్తి కావడంతో హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయాన్ని నాంపల్లి కోర్టుకు తెలిపారు. రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం అల్లు అర్జున్ తరపున ఆయన లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు. నాంపల్లి కోర్టు ఈ పిటిషన్ విచారణ స్వీకరించింది. కోర్టులో విచారణ ప్రారంభం కాగా, కౌంటర్ ధాఖలు చేసేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమయం కోరారు. దాంతో నాంపల్లి కోర్టు తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అల్లు అర్జున్ నేరుగా కాకుండా వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. మొదట అల్లు అర్జున్ విచారణకు వస్తారని నాంపల్లి కోర్టు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరపున లాయర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లగా, అల్లు అర్జున్ అభ్యర్థనను కోర్టు మన్నించింది. నాంపల్లి కోర్టు విధించిన జ్యుడీషియల్ రిమాండ్ గడువు నేటితో ముగియనుందని విచారణ జరిపారు. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా డిసెంబర్ 4వ తేదీన సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా, ఆమె కుమారుడు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# బైక్ అదుపు తప్పి యువకుడు మృతి

**తొలి సమయం, సైదాపూర్ డిసెంబర్ 27**



మండలంలోని దుద్దెనపల్లి గ్రామ వాసి పొన్న మహేందర్ (26)అనే యువకుడు బైక్ అదుపు తప్పి గురువారం మృతి చెందాడు.వివరాలు మృతుడు మహేందర్ జాగిరి పల్లిలో ఓ పెళ్లి కార్యక్రమానికి హాజరై హన్మకొండ కు తిరుగు ప్రయాణంలో జాగిరిపల్లి నుండి హుజురాబాద్ మీదుగా హన్మకొండ వెళ్ళే క్రమంలో మండలంలోని రామచేంద్రాపూర్ మూల మలుపు వద్ద బైక్ అదుపు తప్పి చెట్టుకు ఢీకొని తలకు తీవ్రమైన గాయం తాకడం తో అక్కడిక్కడే చనిపోయినట్లు, రాత్రి పూట కావడం తో ఎవరు గమనించలేక పోయారు.కాగా మృతుడు ఇండోవిసన్ కంపెనీ లో ప్రైవేట్ సాఫ్ట్ వేర్ ఉద్యోగి గా విధులు నిర్వహిస్తున్నాడు.మృతుని అన్న పొన్నం కుమారస్వామి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

# దేశం మహొన్నత ఆర్థిక వేత్తను కోల్పోయింది

### మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ మృతిపై

### మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ సంతాపం

**తొలి సమయం హుస్నాబాద్, డిసెంబర్ 27**



ప్రముఖ ఆర్థికవేత్త, భారతదేశ రాజకీయ, దౌత్య రంగాలలో విశేషముగా కృషి చేసిన మహొన్నతమైన వ్యక్తి, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం, దేశానికి తీరని లోటని, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఒక ప్రకటనలో శుక్రవారం ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. భారతదేశ సాంఘిక-ఆర్థిక రంగాలకు ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు.ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, అటవీ నిర్వాసితులకు, గిరిజనులకు అటవీ భూమిపై హక్కు కల్పించే చట్టం మొదటి యూపీఏ ప్రభుత్వ హయాంలో మన్మోహన్ సింగ్ ప్రదాని గా ఉన్నప్పుడు అమలులోకి రావడం విశేషమన్నారు. డాక్టర్ సింగ్ భారతదేశం యొక్క అత్యంత గౌరవనీయమైన దౌత్యవేత్తలలో ఒకరిగా కూడా గుర్తింపు పొందారన్నారు. ఆయన ప్రశాంతమైన మనస్తత్వం, మేధోపరమైన కఠినత్వంతో అంతర్జాతీయ వేదికపై సమర్థవంతమైన సంధానకర్తగా నిలబెట్టాయన్నారు. 2004 నుండి 2014 వరకు భారతదేశం యొక్క 14వ ప్రధానమంత్రిగా తన పదవీకాలం మొత్తం, డాక్టర్ సింగ్ విభిన్నమైన సంకీర్ణ ప్రభుత్వాన్ని, వివాదాలకు దూరంగా నిర్వహించారన్నారు. ఆయన మరణం దేశానికి తీరని లోటని, ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు.

# గురు స్వామి వేణుగోపాల చార్యుల ఆధ్వర్యంలో కొండగట్టు బయలుదేరిన హనుమాన్ స్వాములు

**తొలి సమయం, వాజేడు, డిసెంబర్ 27**



వాజేడు మండలంలో హనుమాన్ దీక్షా స్వాములు నిష్ఠ నియమాలతో భక్తిశ్రద్ధలుపాటించి 41 రోజులుగా దీక్షాలు చేసుకొని వారి పూజా కార్యక్ర మాలు చేసుకొని కొండగట్టు గురు స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్న ఎడిజర్లపల్లి, కొప్పుసూరు గ్రామాలకు చెందిన హానుమాన్ దీక్షా స్వాములు పెద్ద గురు స్వామీ అయినా శ్రీ సౌమిత్రి వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని మాల విరమణ కు కొండగట్టుకు బయలుదేరారు.

# చేపలు పట్టుటకు వెళ్లి ప్రమాదవశాత్తు ఆర్టీసీ కండక్టర్ మృతి

**తొలి సమయం, ఎల్కతుర్తి డిసెంబర్ 27**



గడ్డం వరలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ గ్రామానికి చెందిన గడ్డం సంపత్ వయసు 45 కులం ఎస్సీ మాల జగిత్యాల ఆర్టీసీ డిపో నందు కండక్టర్ పని చేసేవారు. గత పది నెలల క్రితం ఉద్యోగరీత్యా విధులలో అలసత్వం వహించినందుకు సస్పెండ్ అయ్యి ఇంటి వద్దనే ఉంటున్నాడు. తేదీ 26 /12/2024 రోజున మధ్యాహ్నం సమయం12: 30 గం లకు నా భర్త గడ్డం సంపత్ గోపాల్పూర్ గ్రామ పెద్ద చెరువు స్మశాన వాటిక వద్ద చేపలు పట్టుటకు వెళ్లి సాయంత్రం వరకు కూడా తిరిగి ఇంటికి రాకపోయేసరికి ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు సెల్ ఫోన్ లోకేషన్ ఆధారంగా చెరువు వద్దకు వచ్చి చూడగా సెల్ ఫోన్ దొరకగా అనుమానంతో చెరువులో వెతకగా శుక్రవారం ఉదయం సమయం 11: 30 గం లకు నీటిలో మునిగి చనిపోయి ఉన్నాడు. చేపలు పట్టుటకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి చనిపోయాడు నా భర్త మరణం పై మాకు ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని తెలిపారు.

# పేర్ని జయసుధ బెయిల్‌పై ముగిసిన వాదనలు

**మచిలీపట్నం,డిసెంబర్27:** మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. వాదనలు విన్న న్యాయమూర్తి ఈనెల 30న బెయిల్ పిటిషన్‌పై ఉత్తర్వులు ఇవ్వనున్నారు. పేర్ని నాని తన సతీమణి పేరుతో పౌరసరఫరాల సంస్థకు మచిలీపట్నంలో గోదాము అదదెకిచ్చారు. ఇందులో నిల్వ ఉంచిన 3,708 బస్తాల రేషన్ బియ్యం మాయమవడంతో పౌరసరఫరాల శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జయసుధతో పాటు గోదాము మేనేజర్ మానస్ తేజపై మచిలీ పట్నం తాలూకా స్టేషన్‌లో కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అరెస్టు నుంచి తప్పించుకునేందుకు జయసుధ మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆమె తరపున సీనియర్ న్యాయవాది వరదరాజులు వాదనలు వినిపించారు. ప్రభుత్వం తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా లంకే వెంకటేశ్వరరావు వ్యవహరించారు.

# అల్లు అర్జున్‌పై బచ్చన్ ప్రశంసలు

### ఆయనతో నన్ను పోల్చకండి

### కౌన్‌బనేగా కరోడ్‌పతిలో అమితాబ్ వ్యాఖ్యలు

**ముంబై,డిసెంబర్27:** 'పుష్ప2'తో టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా ఈ హీరోపై బాలీవుడ్ స్టార్ హీరో అమితాబ్ బచ్చన్ మరోసారి ప్రశంసలు కురిపించారు. బన్నీ గొప్ప ప్రతిభావంతుడని పేర్కొన్నారు. 'కౌన్ బనేగా కరోడ్‌పతి'లో ఓ కంటెస్టెంట్‌తో అల్లు అర్జున్ గురించి బిగ్ బీ మాట్లాడారు. అమితాబ్ బచ్చన్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న షో 'కౌన్ బనేగా కరోడ్‌పతి'. ప్రస్తుతం దీని 16వ సీజన్ ప్రసారమవుతోంది. దీని తాజా ఎపిసోడ్‌కు కోల్‌కతాకు చెందిన ఓ గృహిణి కంటెస్టెంట్‌గా వచ్చారు. ఆమె మాట్లాడుతూ.. తనకు అల్లు అర్జున్, అమితాబ్ అంటే ఎంతో ఇష్టమని చెప్పారు. దీనిపై అమితాబ్ స్పందిస్తూ.. 'అల్లు అర్జున్ తనకు వచ్చిన గుర్తింపులన్నిటికీ పూర్తి అర్హుడు. నేను కూడా అతడికి వీరాభిమానిని. ఇటీవల బన్నీ నటించిన 'పుష్ప: ది రూల్' విడుదలై మంచి విజయం సాధించింది. మీరు ఇంకా ఆ సినిమాను చూడకపోతే వెంటనే చూడండి. అతడు గొప్ప ప్రతిభావంతుడు. అతడితో నన్ను పోల్చొద్దు' అంటూ సరదాగా చెప్పారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101